టీటీడీ ఆధ్వర్యంలో గోపూజోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక టీటీడీ ప్రాంగణంలో శ్రావణ మంగళవారం, గోకు లాష్టమి సందర్భంగా టిటిడి, హిందూధర్మ ప్రచార పరిషత్ సంయుక్తంగా గోపూజోత్సవం నిర్వహించాయి. ఆలయ అర్చకులు పాణంగిపల్లి నరసింహా చార్యులు భక్తులచే గోపూజలు నిర్వహించారు. భక్తులు గోమాతకు పసుపు కుంకుమలు రాసి నూతన వస్త్రాలు అలంకరణ చేసి పూజలు చేసారు. మమ్మారు గోమాతకు ప్రదక్షిణలు చేసారు. ఈ సందర్భంగా టిటిడి ప్రోగ్రాం అసిస్టెంట్ జె.శ్యసుందర్, అర్చకులు నరసింహాచార్యులు హిందు సంస్కృతిలో గోపూజ విశిష్టత, గోసంరక్షణ వలనకలుగు ఫలితాలు, హిందు ధర్మం గురించి భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ప్రతి నిధులు ఎంకెవి.సత్యనారాయణ, సిహెచ్.ప్రసాద్, సిహెచ్.సత్యనారాయణ, అమ్మా నాన్న స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లిలోని బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులకు నిర్వహించిన బెస్ట్ కృష్ణ, బెస్ట్ రాధ పోటీల్లో బాల బాలికలు 70 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన బాల బాలికలకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఆధ్యాత్మిక రహస్యాన్ని సేవా కేంద్రం ఇంచార్జి సోదరి బికే శాంతి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. కార్య క్రమంలో ఉప తహసిల్దార్ పి.రామా రావు, చుట్టుపక్కల గ్రామానికి చెందిన బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

సామూహిక పసుపు కొమ్ముల నోము

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శ్రావణమాసం నాల్గువ మంగళవారం సందర్భంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద ' మన ఆలయానికి మహాలక్ష్మి' పేరిట 'సామూహిక పసుపు కొమ్ముల నోము' దుప్పాడ శ్రీక్షేత్రం వేద పండితులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. 108 మంది సువాసినీలు లక్ష్మీ సహస్రనామ స్తోత్రములు పఠించారు. ప్రోజెక్టు చైర్మన్ పెంటపాటి ముత్యాలు, కన్వీనర్ కామరాజు తదితరులు పర్యవేక్షణలో కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు.

పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ వితరణ

విశాలాంధ్ర - జామి : మండలంలోని శాసనాపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ బసవ వెంకట అప్పారావు స్టీల్ కంచాలను వితరణగా అందజేసారు. మంగళవారం వీటిని గ్రామ కార్యదర్శి షబియాబేగం, పాఠశాల హెచ్‌ఎం వ్రి పైడిపు నాయుడు, ఉపాధ్యాయుడు పివి. రమణల సమక్షంలో విద్యార్థులకు అందజేసారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ నిత్యం గ్రామంలోని సమస్యలతోపాటు పాఠశాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్న సర్పంచ్ వెంకట అప్పారావు సేవలను కొనియాడారు.

ఎట్టకేలకు కల్వర్టుకు మరమ్మతులు

రైల్వే వాహనాలు కోసమే చేస్తున్న రైల్వే అధికారులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్ కోట పట్టణ కేంద్రం నుండి పుణ్యగిరి వెళ్లే మార్గమధ్యలో ఉన్నటువంటి కల్వర్టు ప్రమాద స్థితికి చేరుకుందనే విషయం విశాలాంధ్ర పత్రికలో పలుమార్లు వచ్చింది అయితే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ వారు గానీ పంచాయతీ అధికారులు కానీ రోడ్లు నిర్మాణ శాఖ వారు గానీ కనీసం పట్టించుకోలేని పరిస్థితి ఈ మార్గం రైల్వే కాంట్రాక్టు వర్కులకు వెళ్ళవలసినటువంటి వాహనాలు వెళుతూ ఉంటాయి కాబట్టి ఆ కల్వర్టు మరమ్మత్తు పనులు మేమే చేస్తున్నాం అని రైల్వే అధికారులు తెలియజేస్తున్నారు. ఎప్పటికైనా క్షీణించిన కల్వర్టుకు ప్రమాదమే అని స్థానికులు వాపోతున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుంటే ఆమరణ దీక్షకు సిద్ధం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో, మెడికల్ కాలేజీలో పనులు చేస్తున్న శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డులు, సూపర్వైజర్ల బతుకులు కాంట్రాక్టర్లు అనే దళారీల చేతుల్లో పెట్టడం వలన పెరిగిన వేతనాలు ఇవ్వకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించకుండా వర్కర్స్ బ్రతుకులతో ఆడుకుంటున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం ఘోష,మహారాజా ఆసుపత్రుల వద్ద ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ గత 3 నెలలుగా దశల వారీగా వేతనం కోసం, ఉద్యోగ భద్రత కోసం ఉద్యమాలు చేస్తున్నప్పటికీ హాస్పిటల్స్ కి వచ్చిన ప్రజలకి ఎలాంటి ఇబ్బందులూ కలిగించకుండా పనులకి ఆటంకాలు కలిగించకుండా శాంతియుత పద్ధతిలో నిరసన ధర్నాలు చేస్తున్నప్పటికీ జిల్లాలో ఉన్న పాలకులకి, అధికారులకి కనీసం వర్కర్ల పట్ల కనికరం లేదా అని ప్రశ్నించారు. శ్రమకి తగిన జీతం లేక, ప్రతి నెల జీతాలు అందకపోవడం వలన ధరల భారాలను తట్టుకోలేక అప్పులపాలు అయ్యి వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికులు కష్టార్జితంలో దాచుకున్న పి.ఎఫ్ డబ్బులు కూడా దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వకుండా ప్రతి నెల ఇ.ఎస్.ఐ డబ్బులు కూడా దోచుకున్నారని మండిపడ్డారు. శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్‌కి, సెక్యూరిటీ గార్డులకి, సూపర్వైజర్లు అందరికీ సెప్టెంబర్ 5 వ తేదీలోగా బకాయి ఉన్న అన్ని నెలల జీతాలు చెల్లించాలని, జీ.ఓల ప్రకారం జీతాలు పెంచాలన్నారు. 2021 జూన్ నెల నుంచి రావాల్సిన వేతనానికి తగిన పి.ఎఫ్ డబ్బులు మొత్తం లెక్కలు చెప్పు జమ చేసి, ఇ.ఎస్.ఐ కార్డులు ఇవ్వకుండా ప్రతి నెల ఇ.ఎస్.ఐ పేరుతో వేతనంలో కట్ చేసుకున్న డబ్బులు మొత్తం తిరిగి శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్‌కి, సెక్యూరిటీ గార్డులకి, సూపర్వైజర్లు అందరికీ చెల్లించాలన్నారు. ఈ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయకపోతే సెప్టెంబర్ 5 తరువాత నుంచి ఆమరణ నిరహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం మహారాజా, ఘోష ఆసుపత్రుల్లో వర్కర్స్ పాల్గొన్నారు.

ఈవీఎం గోదాం వద్ద రెండో రోజు కొనసాగిన హైడ్రామా

- హాజరైన వైసీపీ మాజీ ఎంపీ, ఎమ్మెల్యే
- మాక్ పోలింగ్ అక్కర్లేదు

ఈవీఎం బ్యాటరీల ఛార్జింగ్ పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల పట్టణంలోని ఈవీఎం గోదాము వద్ద రెండో రోజు మంగళవారం కూడా హైడ్రామా కొనసాగింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు మాక్ పోలింగ్ నిర్వహిస్తామని అధికారులు చెప్పగా.. తాము కోరినట్లుగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల బ్యాటరీల ఛార్జింగ్ పై స్పష్టత ఇవ్వాలని వైసీపీ మాజీ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. తాము అలా ఇవ్వలేమని అధికారులు తేల్చి చెప్పారు. దీంతో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాజీ ఎంపీ చంద్రశేఖర్, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గోదాములోనే వేచియున్నారు. ఈవీఎంలకు సంబంధించిన బ్యాటరీల ఛార్జింగ్ పోలింగ్ పూర్తయ్యేసరికి 50 శాతం ఉందని, అవే బ్యాటరీల ఛార్జింగ్ కౌంటింగ్ రోజున 99 శాతం ఉందని అనుమానం వ్యక్తం చేస్తూ మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య న్యాయస్థానాన్ని ఆశ్రయించిన విషయం తెలిసిందే. న్యాయస్థానం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో అధికారులు సోమవారం ఈవీఎంల తనిఖీ ప్రక్రియ ప్రారంభించారు. తొలిరోజు గజపతినగరం నియోజకవర్గ పరిధిలోని పెదకాద పోలింగ్ బూత్ కు సంబంధించిన ఈవీఎంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. 1400 ఓట్లు వెయ్యగా సదరు ఈవీఎంకు సంబంధించిన బ్యాటరీ ఛార్జింగ్ 80 శాతానికి తగ్గినట్లు అధికారులు ధృవీకరించారు. రెండో రోజు మంగళవారం ఎంపీ, బొబ్బిలి, నెల్లిమర్ల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్కో పోలింగ్ బూత్ చొప్పున మాక్ పోలింగ్ నిర్వహించడానికి అధికారులు సిద్ధమయ్యారు. అయితే అప్పటికే గోదాము వద్దకు చేరుకున్న మాజీ ఎంపీ బెల్లాన, మాజీ ఎమ్మెల్యే బొత్స మాక్ పోలింగ్ అక్కర్లేదని స్పష్టం చేశారు. తాము ఈవీఎంలకు సంబంధించిన బ్యాటరీల ఛార్జింగ్ పై ఫిర్యాదు చేశామని, దానిపై స్పష్టత ఇవ్వాలని అధికారులను కోరారు. మాక్ పోలింగ్ నిర్వహించిన పెదకాద బూత్ ఈవీఎం పాత బ్యాటరీ నిన్న కూడా 99 శాతం ఛార్జింగ్ ఉందని, దానికి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుమారు 12 గంటల పాటు మాక్ పోలింగ్ చేపట్టిన ఈవీఎం బ్యాటరీ ఛార్జింగ్ 80 శాతానికి తగ్గిందని, అలాంటిది ఒకరోజు పోలింగ్, 25 రోజుల స్టాండ్ బై, కౌంటింగ్ నిర్వహించిన తర్వాత బ్యాటరీ ఛార్జింగ్ 99 శాతం ఎలా ఉందని ప్రశ్నించారు. అయితే ఈవీఎం బ్యాటరీల ఛార్జింగ్ పై వివరాలు తాము ఇవ్వలేమని, న్యాయస్థానం ఆదేశాల మేరకు మాక్ పోలింగ్ మాత్రమే నిర్వహిస్తామని అధికారులు స్పష్టం చేశారు. దీనిపై మళ్ళీ హైకోర్టును ఆశ్రయిస్తామని బెల్లాన, బొత్స చెప్పారు.

కాల్ గ్యాస్ డెలివరీ బాయ్స్‌కి సమగ్ర సంక్షేమ చట్టం చేయాలి

ఎఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వంట గ్యాస్ ను ఎండనక వాననక ఇంటింటికీ వెళ్ళి ఎత్తైన మేడ మెట్లు ఎక్కి వినియోగదారులకి వంట గ్యాస్ సరఫరా చేస్తున్న డెలివరీ బాయ్స్ కి నేటివరకు ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా ఎలాంటి సంక్షేమానికి నోచుకోలేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విజయనగరం జిల్లా కాల్ గ్యాస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో విశాఖలో జరగబోయే ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాల కరపత్రాల ప్రచార కార్యక్రమం నిర్వహించి అనంతరం బుగత అశోక్ మాట్లాడుతూ కరోనా లాంటి భయంకరమైన విపత్తులో సైతం డెలివరీ బాయ్స్ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి వినియోగదారులకి వంట గ్యాస్ సిలిండర్లను సరఫరా చేశారన్నారు. కరోనా సోకిన వాళ్ళ ఇళ్ళకి, క్వరంటెన్ లో ఉన్న వాళ్ళకి గ్యాస్ ను సరఫరా చేసి ఎందరో మంది డెలివరీ బాయ్స్ కరోనా బారిన పడ్డారని తెలిపారు. వాళ్ళకి ఆరోగ్యం సహకరించి కాళ్ళు మోకాళ్ళ చిప్పలు అరిగిపోయే వరకు ప్రజలకి వంట గ్యాస్ సరఫరా చేస్తున్న డెలివరీ బాయ్స్‌కి ఎలాంటి భద్రతా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో అధికారం చేపట్టిన టీడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో అయినా వంట గ్యాస్ డెలివరీ బాయ్స్‌కి వారి కుటుంబాలకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సమగ్ర చట్టం చేయాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1 ,2 ,3 తేదీల్లో జరగబోయే ఎఐటియుసి జాతీయ సమితి సమావేశాల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 3 వ తేదీన జరగబోయే భారీ ర్యాలీ, బహిరంగ సభలో కూడా పాల్గొంటామన్నారు. ఈ కార్యమంలో కృష్ణా, పైడిరాజు, హనుమంతు, అచ్యుత్ రావు, మూర్తి మరియు డెలివరీ బాయ్స్ పాల్గొన్నారు.

రాజాం మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - రాజాం : రాజాం మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పాల్గొన్నారు. పలు సమ స్యలపై సంబంధిత సభ్యులు అడిగిన వివిధ సందేహాలను నివృత్తి చేశారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జడ్పీటీసీ బండి నరసింహులు, ఎంపీపీ లావేటి. సులోచన, వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ కుప్పానాయడు ఆశయాలను ఆచరించడమే నిజమైన ఘన నివాళి

విశాలాంధ్ర - మెంటాడ : నిరుపేదలు, దళిత, గిరిజనులు, కార్మికులు సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన ఆదర్శప్రాయుడు కమ్యూనిస్టు మాస్టర్ కామ్రేడ్ డాక్టర్ ఆర్.కుప్పానాయుడు 13వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికినేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం మెంటాడ ఎగువవీధి రచ్చబండ వద్ద జిల్లా కౌలు రైతులు సంఘం కార్యదర్శి రాకోటి రాములు అధ్వర్యంలో మండలస్థాయి మహాసభ నిర్వహించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె శ్రీనివాసరావు మాట్లాడుతూ పీడిత ప్రజల సమస్యలపై పోరాటం చేసిన నేత కుప్పానాయుడు గూర్చి వివరించారు. ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగ అవకాశాలు వచ్చినా విడనాడి నిరుపేద, గిరిజన దళితలమధ్యవుంటూవారి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేసి దళిత గిరిజన ప్రాంతాల్లో జీవనం సాగించిన కామ్రేడ్ డాక్టర్ ఆర్ కుప్పానాయుడు చేసిన సేవలు ఆయన కొనియాడారు.పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.రానున్న కాలంలోపార్టీ అనుసరించవలసిన కార్యాచరణ ప్రణాళికలను మహాసభలో నేతలు పేర్కొన్నారు. అలాగే వివిధ సంఘాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మంగళగిరి అప్పలనరసయ్య,గిరిజన సంఘ మండల కార్యదర్శి తామరాపల్లి సోములు, డప్పు కళాకారులు సంఘ మండల అధ్యక్షుడు దుల్ల సన్యాసిరావు లతోపాటు పలు గ్రామాల గిరిజన హరిజన నిరుపేదలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం

విశాలాంధ్ర - రాజాం : మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దామని మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సాయి ప్రశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ నుండి మట్టి వినాయక ప్రతిమలు అవగాహన ర్యాలీని మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్సై వై.రవి కిరణ్ ర్యాలీ ప్రాంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. స్వప్న హైందవి మాట్లాడుతూ సంప్రదాయాలను ఆచారాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి అనర్థాలు తెస్తుంది అని ఆమె అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన అనేక రోగాల బారిన పడవలిసి వస్తుందని ప్రతీ చిన్న వస్తువు కొనుగోలు చేసినప్పుడు కూడా పాలిథిన్ కవర్లు అడిగి తీసుకోవడం వలన అనారోగ్యం కొనుకున్నవాళ్ళం అవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బివి అచ్యుత్ కుమార్, కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత్స్ పెంకి చైతన్య, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ, మక్క అప్పలనాయుడు, గట్టి పాపారావు, వికాస తరంగిణి ప్రతినిధి బుస్కి మాస్టర్, వాకచర్ల పైడిరాజు, అబ్బులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల యన్ యస్ యస్ పి ఓ యామన భాస్కర్ రావు, సీమకుర్తి ప్రసాద్, సన్ స్కూల్, విద్యానికేతన్ విద్యార్థులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా అవార్డ్‌తో ఘనంగా జేసీ రాజుకు సత్కారం

విశాలాంధ్ర - బొబ్బిలి : నిరుపేదలు, అనాథలు, రోగగ్రస్థులు, ఉపాధి లేక కుటుంబ పోషణ కు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మహిళలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ మానవతా హృదయంతో నిస్వార్థంగా గత 25 సంవత్సరాల నుండి బహు ముఖ సేవలందిస్తున్న ప్రముఖ సమాజ సేవకులు, ఉపాధ్యాయులు, కారుణ్య ఫౌండేషన్ చైర్మన్, రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ జెసి.రాజును సేవకు మారుపేరు, పేద ప్రజల ఆత్మ బంధువు మహోన్నత మానవతా వాది, విశ్వజనని మదర్ దేరిస్సా సేవా అవార్డుతో విజయవాడలో ఘనంగా సత్కరించారు. విజయవాడ లో హనుమంతు రాయ గ్రంథాలయంలో గత నాలుగు దశాబ్దాలుగా వివిధ రంగాలలో బహుముఖ సేవలు అందిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ప్రముఖ సాహిత్య ,సాంస్కృతిక, సేవా సంస్థ ఎక్సరే ఆధ్వర్యంలో మదర్ దెరిస్సా జయంతి వేడుకలో భాగంగా రాష్ట్రం నలుమూలల నుండి ఉన్నతమైన సేవలు అందించిన 15 మందికి లిమదర్ థెరిస్సా సేవా పురస్కారాలను సోమవారం రాత్రి ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బొబ్బిలి నుండి జెసి రాజు చేస్తున్న సేవలకు గుర్తింపు నిస్తూ మాజీ మంత్రివర్యులు నన్నపనేని రాజ కుమారి, మాజీ జిల్లా పరిషద్ చైర్మన్ గద్దె అనురాధ, డిప్యూటీ కలెక్టర్ కె.కృష్ణ వేణి, కొల్లూరు చంద్ర శేఖర్ చేతులు మీదుగా దుశ్శాలువాతో సత్కరిస్తూ జ్ఞాపిక, మదర్ దేరిస్సా ప్రతిమ ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్‌తో అవార్డును అందించారు. ఈ సందర్భంగా జెసి.రాజు మాట్లాడుతూ సేవా మూర్తి మానవతావాది ప్రపంచానికే అమ్మ అయిన మదర్ దేరిస్సా జయంతి రోజున ఆ మహానీయురాలి పేరుతో అవార్డ్ ను అందుకోవటం చాలా గర్వంగాను ఆనందంగాను వున్నదని అన్నారు. సేవ చేసే భాగ్య కల్పించిన వారందరికి కృతజ్ఞతలు తెలియచేసారు. జెసి.రాజుకు అవార్డ్ రావటం పట్ల రోటరీ సంస్థ, కారుణ్య సంస్థ సభ్యులు, ఉపాధ్యాయులు, ఏపిటిఎఫ్ సంఘ నాయకులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఉద్యోగులు, పాత్రికేయులతో పాటు పలువురు అభినందనలు తెలియ చేశారు.

ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో రంగప్పవలస గ్రామ పంచాయతీ తమ్మయ్య వలసలో పి.ఎం.జన్ మాన్. (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) పీవీటీజీ కార్యక్రమంను ఎంపీడీఓ ఎస్. రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా గ్రామానికి చెందిన కుటుంబాలతో మమేక మవుతూ వారికి వున్న సమస్యలను, ప్రభుత్వ ద్వారా అందుతున్న ఫలాలను గురించి తెలుసుకోని ముఖ్యంగా రోడ్డు, సరిపడినంత త్రాగునీరు మరియు పి.ఎమ్. జనధన్ ఖాతాలు లేవని క్షేత్రస్థాయిలో గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజనులతో మాట్లాడుతూ నేటి నుండి సెప్టెంబర్ 10వ తేది వరకు రోజుకి ఒక డిపార్ట్మెంట్ వారు వారి శాఖ అందిస్తున్న కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందని ప్రతీ ఒక్కరూ అన్నిటీ పై పూర్తి అవగాహనను కల్పించుకోవాలని, రోడ్డు, త్రాగునీరు కొరకు జిల్లా కలెక్టర్ కి నివేదికను సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

గత ఐదేళ్ళ అభివృద్ధి వివరాలు ఇవ్వండి

లొట్లపల్లి పంచాయతీ కార్యదర్శికి కూటమి నేతల ధరఖాస్తు

విశాలాంధ్ర - జామి : 2014నుంచి 2019 వరకు గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, అందుకు అయిన ఖర్చుల వివరాలను తెలియజేయాలని మండలంలోని లొట్లపల్లి గ్రామానికి చెందిన కూటమి నేతలు గ్రామ కార్యదర్శి ఎర్నమ్మను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమెకు కార్యాలయంలో జనసేన నేత జన్నెల బాలకృష్ణ, రాధాకృష్ణ, నూకరాజుతో పాటు పలువురు ధరఖాస్తును అందజేసారు. అలాగే 2019 నుంచి 2024 వరకు గ్రామ పంచాయతీకి సంభందించి జరిగిన ఉపాధి హామీ పథకం పనులు, నిధులు వివరాలను లిఖిత పూర్వకంగా ఇవ్వాలన్నారు. ఇక ఈనెలలో జరిగిన గ్రామ సభలో ప్రజలు అందజేసిన ఫిర్యాదుల పరిష్కారం వివరాలను తెలియజేయాలని, 14, 15 ఫైనాన్స్ నిధులు, జనరల్ ఫండ్ ఖర్చులు వివరాలను తెలియజేయాలని కోరారు.

ఈ పంటలపై సమీక్ష

విశాలాంధ్ర - మెరకముడిదాం : వీఆర్వోలు, విఏఏలువిహెచ్ఏలు భాగస్వామ్యములుగా చేసి కొని ఈ పంటపై మంగళవారం నాడు మెరకముడిదాం మండల తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 15 వ తేదీ లోగా ఈ పంట వివరాల నమోదు క్షేత్ర స్థాయి లో పూర్తి చేయవలెనని ప్రభుత్వం వారి ఆదేశాలు కనుక తదనుగుణంగా పంట నమోదు పూర్తి చెయ్యవలసిందిగా సూచించడమైనది. ముందస్తుగా సంభందిత రైతులకు తగు సమాచార మిస్తూ ఈ పంట మార్గదర్శకాలను అనుసరించి పంట నమోదు నిర్ణీత కాల సమయం లో పూర్తి చేయవలసిందిగా కొరడమైనది. తదుపరి నూతన ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సాగుకు యోగ్యమైన భూములను రైతులు ఎందుకు సాగు చేయడం లేదో తెలుసుకొని వాటిని మూడు కేటగిరీ లుగా విభజించడం జరిగింది. రైతులు ఒక సంవత్సర కాలంలో వదిలేసిన సాగుభూమి. రెండు నుండి ఐదు సంవత్సరాల వరకు సాగు చేయకుండా ఉన్నటువంటి భూమి. ఐదు సంవత్సరాల పైబడిన సాగు చేయనటువంటి భూములు గా ప్రభుత్వ మూడు భాగాలుగా విభజించడం జరిగిందని అటువంటి భూములు ఏఏ పంటలు ఉపయోగపడనో రైతులకు వివరించి ఆ భూములను సాగు చేసే విధంగా రైతులకు సహకరించాలని సూచించారు.

ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించండి : జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం : సీజనల్ వ్యాధులను అరికట్టి ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తక్షణమే అన్ని రకాల చర్యలను తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్థాయి సంఘ సమావేశాలు జెడ్‌పి సమావేశ మందిరంలో మంగళవారం జరిగాయి. 1,2,4,7వ స్థాయి సంఘ సమావేశాలు జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు అధ్యక్షతన, 3వ స్థాయి సంఘ సమావేశం వైస్ ఛైర్మన్ బాపూజీ నాయుడు అధ్యక్షతన, 5వ స్థాయి సంఘ సమావేశం ఆ సంఘ ఛైర్‌పర్సన్ శాంతకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల్లోని వివిధ శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ముందుగా వైద్యారోగ్యశాఖపై చర్చ జరిగింది. మలేరియా, డెంగీ తదితర సీజనల్ వ్యాధులు రెండు జిల్లాల్లో విపరీతంగా ఉన్నాయని, ప్రతీ ఇంటిలో జ్వర పీడితులు ఉన్నారని చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం బట్లభద్ర గ్రామంలో ఇటీవల తల్లీకూతుళ్లు మరణించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇది చాలా దారుణమైన సంఘటన అనీ, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఇటీవల జిల్లాలో స్వైన్‌ఫ్లూ కేసు కూడా నమోదయ్యిందని, వైద్యారోగ్యశాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు. పిహెచ్‌సిలకు వెళ్తే పై ఆసుపత్రులకు రిఫర్ చేసేస్తున్నారని, ఇది సరైన పద్దతి కాదని అన్నారు. రెండు జిల్లాల వైద్యారోగ్యశాఖ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలకు భరోసానివ్వాలని ఆదేశించారు. కురుపాం ఎంఎల్‌ఏ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ, డెంగీ, మలేరియా, విషజ్వరాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సీజనల్ వ్యాధుల విజృంభనకు కారణాలను కనుగొని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టిపెట్టి, దానిని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవవసరమైన మందులు, సెలైన్, పరికరాలు పిహెచ్‌సిల్లో నిల్వ ఉంచాలని, సకాలంలో వైద్యం అందించాలని సూచించారు. విజయనగరం ఎంఎల్‌ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు విజృంభించకముందే, వాటిని అరికట్టేందుకు ముందుగానే చర్యలను తీసుకుంటే బాగుండేదని అన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కరువయ్యిందని చెప్పారు. వ్యాధుల విజృంభనకు కారణాలను ఇతర శాఖలపైకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆసుపత్రుల్లో ఒకే పడకపై ఇద్దరు రోగులను ఉంచే పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. వసతి చాలకపోతే తమ దృష్టికి తీసుకువస్తే, ప్రత్యామ్నాయం చూపేవారమని చెప్పారు. ఎంఎల్‌సి పెనుమత్స సురేష్ బాబు మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్యం బాగులేదన్నారు. మంకీ ఫాక్స్ వ్యాధి కూడా కనిపించిందని చెప్పారు. గ్రామాల్లో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని, వాటిని అరికట్టాలని సూచించారు. వైస్ చైర్మన్ బాపూజీనాయుడు అధ్యక్షతన జరిగిన 3వ స్థాయి సంఘ సమావేశంలో వ్యవసాయ పరిసితిపై చర్చించారు. విజయనగరం జిల్లాలో బొండపల్లి, గజపతినగరం, విజయనగరం, గంట్యాడ మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదయ్యిందని, ఉబాలు పూర్తి కాలేదని తెలిపారు. సెప్టెంబరు మొదటి వారం వరకు అవకాశం ఉందని వ్యవసాయాధికారులు తెలిపారు. ప్రత్యామ్నాయ ప్రణాళికను రూపొందించాలని, వెద జల్లేందుకు విత్తనాలను సిద్ధం చేయాలని జెడ్‌పి ఛైర్మన్ సూచించారు. కౌలు రైతులందరికీ రుణాలు అందించాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం ద్వారా పంట బీమా సదుపాయం కల్పించాలని కోరారు. ఎరువులను సకాలంలో సరఫరా చేయాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని ఎంఎల్‌ఏ అదితి విజయలక్ష్మి కోరారు. డిఆర్‌డిఏ, పౌర సరఫరాలశాఖపై చర్చించారు. ఛైర్‌పర్సన్ శాంతకుమారి అధ్యక్షతన మహిళా శిశుసంక్షేమంపై చర్చ జరిగింది. జిల్లాలో ఎన్‌జిఓల ఆధ్వర్యంలో 43 అనాథ శరణాలయాలు, బాలల వసతి కేంద్రాలు ఉన్నాయని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. వీటన్నిటినీ తనిఖీ చేసి, అక్కడ వసతి, భద్రతా ఏర్పాట్లపై నివేదికను అందజేయాలని జెడ్‌పి ఛైర్మన్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్‌పి సిఇఓ శ్రీధర్‌రాజా, డిప్యూటీ సిఈఓ రాజ్‌కుమార్, రెండు జిల్లాల జెడ్‌పిటిసి సభ్యులు, కమిటీ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

థామస్ పేటలో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - నెల్లిమర్ల : భార్యాభర్తల మధ్య గొడవలు కారణంగా భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన నెల్లిమర్ల పట్టణం థామస్ పేటలో మంగళవారం జరిగింది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం అంతరపల్లి శంకరరావు (30) తన కుటుంబంతో కలిసి థామస్ పేట వాటర్ వర్క్స్ సమీపంలో నివసిస్తున్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల శంకరరావు పై ఆయన భార్య మందాకిని మహిళా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పెద్దలు ఇరువురి మధ్య రాజీ కుదిర్చారు. అయినా గొడవలు ఆగలేదు.

మంగళవారం కూడా మందాకిని పోలీసు స్టేషన్ కు వెళ్ళిన నేపథ్యంలో మనస్తాపానికి గురైన శంకరరావు తాను నివసిస్తున్న ఇంటిలో దూలానికి ప్లాస్టిక్ తాడు తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలున్నారు. నెల్లిమర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్ని పరిశ్రమల్లో నిర్దేశిత ప్రమాణాల మేరకు భద్రత తప్పనిసరి

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో అన్ని పరిశ్రమలు తమ సంస్థల్లో భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా నిర్దేశిత ప్రమాణాల మేరకు ఆయా భద్రత ఏర్పాట్లను వారం రోజుల్లోగా పూర్తి చేసి అంతర్గత ఆడిట్ నివేదికను అందజేయాలని పరిశ్రమల యాజ మాన్యాలకు స్పష్టంచేశారు. జిల్లాలోని పరిశ్రమల్లో చేపట్టాల్సిన భద్రత చర్యలపై సమీ క్షించేందుకు ఆయా పారిశ్రామిక యాజ మాన్యాలతో కూడిన జిల్లా స్థాయి క్రైసెస్ మేనేజ్ మెంట్ గ్రూపు సమావేశం ఫ్యాక్టరీల తనిఖీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యా లయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్ మాట్లాడుతూ అంతర్గత ఆడిట్ పూర్తయినట్లు తెలియజేస్తే ఆయా పరిశ్రమలను జిల్లా స్థాయి అధికారులు, నిపుణులతో కూడిన కమిటీలు తనిఖీ చేసి భద్రతకు నిర్దేశిత ప్రమాణాల మేరకు అన్ని చర్యలు తీసుకున్నదీ లేనిదీ నిర్ధారిస్తాయని పేర్కొన్నారు. పరిశ్రమల్లో భదత్ర చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు అత్యవసరంగా యీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు భద్రత చర్యలు చేపట్టడంతో పాటు భద్రత చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించి ఏవైనా ఘటనలు, ప్రమాదాలు జరిగినపుడు ఎలా వ్యవహరించాలనే అంశంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పరిశ్రమ తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల భద్రతను కూడా అత్యంత ప్రాధాన్యత అంశంగా భావించి ఆమేరకు ఉద్యోగుల్లోనూ భద్రత పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై తగిన అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయా పరిశ్రమల్లో తరచుగా తనిఖీలు నిర్వహిస్తూ ఆయా పరిశ్రమలు నిర్దేశిత ప్రమాణాల ప్రకారం భద్రత చర్యలు చేపడుతున్నదీ లేనిదీ నిర్ధారించుకోవాలన్నారు. ఆయా ఫ్యాక్టరీల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కూడా భద్రత చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ప్రతి పరిశ్రమకూ ఏదైనా ప్రమాదం లేదా విపత్తు జరిగినపుడు తక్షణం ఎలా స్పందించాలి, ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై ఒక స్పష్టమైన ప్రణాళిక వుండాలని జిల్లా పోలీసు సూపరింటెండెట్ వకుల్ జిందాల్ చెప్పారు. అన్ని పరిశ్రమలు అన్నిరకాల భద్రత ప్రమాణాలు పాటించాలని అందులో రాజీలేదని స్పష్టంచేశారు. ప్రమాదాలు లేని జిల్లాగా రూ పొందించడంలో అన్ని పరిశ్రమల యాజ మాన్యాలు సహకరించాలని కోరారు. పరిశ్రమలు తమ వద్ద వున్న భద్రత ప్రమాణాలను పునఃసమీక్షించు కోవాలని, అవి ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనేందుకు తగినవిధంగా వున్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించి అప్‌గ్రేడ్ చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ కోరారు. తమ పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం వున్న విభాగాలను గుర్తించి వాటి పనితీరు, నిర్వహణపై నిత్యం నిఘా పెట్టాలన్నారు. ప్రతి సంస్థ భద్రత చర్యలకు సంబంధించి ఒక సేఫ్టీ సూపర్ వైజర్‌ను నియమించుకోవాలని సూచించారు. ప్రమాదకర రసాయనాలు నిల్వ చేసే ట్యాంకులు ఏవైనావుంటే వాటిని తరచుగా గమనించాలన్నారు. పరిశ్రమలో ఎలక్ట్రికల్ సర్క్యూట్‌లు సక్రమంగా వున్నదీ లేనిదీ నిత్యం తనిఖీలు చేస్తూ వుండాలన్నారు. ఫ్యాక్టరీల విభాగం డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు భారీ పరిశ్రమలు వున్నాయని తెలిపారు. ఈ పరిశ్రమల్లో చేపట్టిన భద్రత చర్యలపై ఎస్.ఎం.ఎస్.ఫార్మా, హెచ్.బి.ఎల్., మైలాన్ సంస్థల ప్రతినిధులు వివరించారు. ఇటీవలి కాలంలో తమ సంస్థల్లో ఎటువంటి భారీ ప్రమాదాలు చోటు చేసుకోలేదని వారు తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ డి.డి. కోటేశ్వరరావు, ఆర్.డి.ఓ.లు ఎం.వి.సూర్య కళ, బి.శాంతి, సుధారాణి, డిప్యూటీ లేబర్ కమిషనర్ సుబ్రహ్మణ్యం, కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ. సరిత, ఏపిఐఐసి అధికారులు మురళీమోహన్, రామకృష్ణ, అగ్నిమాపక అధికారులు, జిల్లాలోని వివిధ పారిశ్రామిక సంస్థల యాజమాన్య ప్రతినిదులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణునికి పంచామృత అభిషేకాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం ఉదయం వేద మంత్రాలు నడుమ అర్చకులు చాణక్య ,శ్రీ హర్ష, తేజ శ్రీకృష్ణునికి పంచామృత అభిషేకాలు గావించారు. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణంశ్రీనివాస్, నీరజవల్లి దం పతులు, పద్మశ్రీ, రమాదేవి, భక్తులు పాల్గొన్నారు.

యోగా శిక్షకులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - బొబ్బిలి : ప్రభుత్వ హోమియో వైద్యశాల రాకోడు లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో యోగా శిక్షకులుగా పనిచేసేందుకు ఆసక్తి కలిగిన స్త్రీ మరియు పురుష అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వైద్యాధికారి డా. పి.సత్యేంద్ర కుమార్ తెలిపారు. యోగా శిక్షకులుగా పనిచేసేవారు ఎమ్మెస్సీ యోగా, పీజీ డిప్లొమో ఇన్ యోగా, డిప్లొమో ఇన్ యోగా లో అనుభవం ఉన్నవారు అర్హులని వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. నెలకు పురుష యోగా శిక్షకులు 32 గంటలు మరియు స్త్రీ యోగా శిక్షకులు 20 గంటలు చొప్పున పనిచేయవలసి ఉంటుంది అన్నారు, ఎంపికైన వారికి గంటకి రూ 250/- గౌరవవేతనము చెల్లిస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ధరఖాస్తులను తేదీ 31.08.2024. లోగా ప్రభుత్వ హోమియో వైద్యశాల రాకోడు నందు అందచేయవలసిందిగా కోరుచున్నారు. మరిన్ని వివరాలకు 9440996888, 8639097379 ఈ సెల్ నెంబర్లకు సంప్రదించవలసిందిగా వైద్యాధికారి డా. పి. సత్యేంద్ర కుమార్ కోరారు.

మారిక పాఠశాలను ఎంఈఓ సందర్శన

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గిరి శిఖర గ్రామమైన మారిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యా శాఖాధికారి జి. జగదీశ్వరరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే తెలుగు అభినయ గేయాలను పాడించడం, అంకెలు, సంఖ్యలు, కూడికలు చేయించడం అలాగే ఇంగ్లీష్ వర్ణమాల చదివించారు. అనంతరం శ్రీమతి డొక్కాసీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంను ఎంఈఓ జి.జగదీశ్వరరావు రుచి చూసి సంతృప్తం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రాము పాల్గొన్నారు.

గ్రంథాలయ సదస్సు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శ్రీనివాస జూనియర్ కాలేజీ (ఆర్ట్స్)లో గ్రంథాలయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంఘం ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వ్యవస్థ బలోపేతానికి ఎంతోమంది కృషి చేసారని వారి కృషి ఫలితంగానే గ్రంథాలయాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. విద్యార్థి దశ నుండే ప్రతీ ఒక్కరూ గ్రంథాల యాలకు వెళ్లి చదవడం అలవరచు కోవాలని, గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం తో బాటు ఉన్నత విలువలు అలవడతాయని అన్నారు.

గుంకలాం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : విజయనగరం మండలం గుంకలాం గ్రామంలో మంగళవారం సీతారాం ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ, ఎస్ వి హాస్పిటల్ (కోట దారి) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. గ్రామంలో ప్రజలకు ఉచితముగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితముగా పంపిణీ చేశారు. షుగర్, బిపి, జ్వరము, దంత సమస్యలు, గైనిక్, దీర్ఘకాల వ్యాధులకు ప్రముఖ వైద్యులు సేవలు అందించి సలహాలు ఇచ్చారు. గుంకలాం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు సీతారాం ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తలే సీతారాంను గ్రామ ప్రజా ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయనగరం మండల పరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు, గ్రామ సర్పంచ్, డాక్టర్ కాళ్ళ సత్యనారాయణ ఆర్ఎంపి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జి అనిల్ కుమార్ఎం ఎస్ ఎంసిహెచ్, డాక్టర్ టి.శిరీష బిడి ఎస్, డాక్టర్ టి.సుధీర్ ఎండి డిఎం పుమాలజీ, డాక్టర్ ఎం.నవ్య శృతి, ఎం.డి ఎండోక్రైమలజీ, డాక్టర్ వి.మనోజ్ ఎంస్ ఆర్థోపాలజీ తదితరులు వైద్య సేవలు అందించారు. ఉచిత శిబిరంలో 200 మంది పైగా రోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని సహకరం అందించారు.

వచ్చేనెల 4న ర్యాలీని విజయవంతం చేయండి

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ

విశాలాంధ్ర - గరివిడి : ఈరోజు గరివిడి మండలం ప్రెస్ క్లబ్ దగ్గర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ నాయకుల హాజరవడం జరిగింది ఈ కమిటీ యొక్క ఉద్దేశాలు ఆగస్టు ఒకటో తారీఖున భారతదేశ అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేయవచ్చు అని ఇచ్చిన తీర్పుకు నిరసనంగా 04-09-2024 తేదీన గరివిడి బ్రిడ్జి చివర దగ్గర నుండి గరివిడి మండలం తాసిల్దార్ గారికి ఎస్సీ ఎస్టీ వర్గీకరణ విషయంపై వినత పత్రం ఇచ్చేవరకు రాలిగా వెళ్దామని నిర్ణయించారు ఈ ర్యాలీకి గరివిడి మండలము తో పాటు ఈ నాలుగు మండలాలు ఎస్సీ ఎస్టి నాయకులందరూ ఏకమై పార్టీలకు అతీతంగా కలిసిమెలిసి పని చేయవలసిన బాధ్యత మనందరిపై ఉన్నది కాబట్టి దయంచి మీ మీ పార్టీలకి అవసరమైన అప్పుడు ఉపయోగం ఉపడి మాల కులపరంగా ప్రతి మాల పేటలో ఉన్నటువంటి ఉద్యోగస్తులు విద్యార్థులు మహిళా సంఘాలు రైతు సంఘాలు ఈ ఒక్క కార్యక్రమాన్ని విజయవంత చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గరివిడి మండలంలో ఉన్న ఎస్టీ ఎస్టీ నాయకుల అందరూ మరియు చీపురుపల్లి నియోజకవర్గం దళిత నాయకులందరూ పాల్గొన్నారు.

ప్రబోధ సేవాసమితి ప్రజల్లో భక్తిని పెంపొందిస్తున్నాయి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రబోధ సేవా సమితి నిర్వహిస్తున్న వేడుకలు ప్రజలలో భక్తి ని పెంపొందిస్తున్నాయని రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసరపు శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని గురజాడ కళాభారతలో జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకలలో మంగళవారం శేఖర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రబోధ సేవా సమితి ప్రతినిధులు కృష్ణాష్టమి వేడుకలను ఏటా ఘనంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. వేలాదిగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడకు వచ్చి ఈ వేడుకలలో పాల్గొనడం, విజయనగరంలో కృష్ణాష్టమి వేడుకలకు మరింత ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. వేడుకలు ముగింపు సందర్భంగా ప్రబోధ సేవా సమితి నిర్వహించే ఊరేగింపులో జిల్లాలోని యాదవ సంఘం ప్రతినిధులందరూ పాల్గొని ఈ వేడుకలకు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పడగల శ్రీనివాస్ యాదవ్, పైల మహేష్, బోట్ట సత్యం, పీతల అప్పలనాయుడు, కొర్నాన రాజు, శ్రీను, ఎల్లారావు, గొంపసన్యాసిరావు, మురపాల బోగేష్, దువ్వప్ప స్వామి, కొర్నాన వెంకట అప్పుడు, నైదాన సూర్య, ఆవాల చైతన్య కుమార్, బావిశెట్టి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అండర్-9 చదరంగం పోటీలకు ఎంపికయైన బొబ్బిలి విద్యార్థి

విశాలాంధ్ర - బొబ్బిలి : శ్రీ చెస్ అసోసియేషన్ విజయనగరం ఈనెల. 25న ఆదివారం విజయనగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-9 బాల బాలికల చదరంగం పోటీలలో బాలుర విభాగంలో బొబ్బిలికి చెందిన రాంబార్కి హేమ నాగ హర్షిత్ ద్వితీయ బహుమతి గెలుచుకుని సెప్టెంబర్ 21,22 తేదీలలో విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాడని జిల్లా చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి మూడడ్ల గణేష్ నాయుడు పత్రికా ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థిని జిల్లా చెస్ అసోసియేషన్ లిఉపాధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావులి ,తండ్రి రాంబార్కి కిరణ్ అభినందించారు కోచ్ గణేష్ నాయుడు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా హేమ నాగ హర్షిత్ విజయం పొంది బొబ్బిలికి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

డీలర్లు సంఘం డివిజనల్ వైస్ ప్రెసిడెంట్‌గా 'కెంగువ'

విశాలాంధ్ర - మెరకముడిదాం : మెరకముడిదాం మండల డీలర్లు సంఘం గౌరవ అధ్యక్షులు కెంగువ శ్రీనివాసరావు డీలర్లు సంఘం జిల్లా డివిజనల్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా మంగళ వారం నాడు ఎన్నికయ్యారు. మంగళ వారం నాడు విజయనగరంలో ఆంధ్రప్రదేశ్ పంచా యతీ రాజ్ చాంబర్లో జిల్లా డీలర్లు సంఘం కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో ఏక గ్రీవంగా జిల్లా డీలర్లు సంఘం అధ్యక్షులుగా బుగత వెంకటేశ్వరరావు ను ఎన్నుకోగా, మెరక ముడిదాం మండలానికి చెందిన బైరీపురం డీలరు కెంగువ శ్రీనివాసరావును జిల్లా డివిజనల్ ఉపా ధ్యక్షునిగా ఎన్నుకున్నారు. మెరకముడిదాం మండల డీలర్ల అధ్యక్షులు సుంకర జై సింహ నాయుడు శ్రీనివాసరావు ఎన్నిక పట్ల మండల డీలర్లు సంఘం హర్షం వ్యక్తం చేసింది.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు : తహశీల్దార్ ఆదిలక్ష్మి

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - గుర్ల : ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ పి.అదిలక్ష్మి హెచ్చరించారు గుర్ల మండలంలోని కోటగండ్రేడు లో శివన్న బంధ ఆక్రమణలపై ప్రభుత్వ భూములు కాపాడండి అనే శీర్షికతో విశాలాంధ్ర మంగళ వారం ప్రచురించింది ఈ కథనానికి అధికారులు స్పందించి శివన్న బంధన్ పరిశీలించారు. ప్రభుత్వ భూముగా గుర్తించారు బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూముల ఆక్రమణ చేసిన వారిపై వారికి నోటీసులు అందజేశారు.

రెడ్ క్రాస్ సొసైటీకి గదిని కేటాయించాలి

విశాలాంధ్ర - ఎస్.కోట : ఎస్ కోట తాసిల్దారు వారి కార్యాలయంలో తహసిల్దారు అరుణ్ కుమారిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు డిస్ట్రిక్ట్ ఎంసీ నెంబర్ డి.సూర్యారావు సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఎస్ కోట చైర్మన్ డాక్టర్ పి వరలక్ష్మి వైస్ చైర్మన్ ఏ మల్లేశ్వరరావు కార్యదర్శి జి ధనుంజయ్ కలిసి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ కార్యకలాపాలు నిర్వహించుటకు ఆఫీసు గదిని ఏర్పాటు చేయమని వినతిపత్రం అందజేశారు. కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారన్నారు.

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద 2 లక్షల వరకు రుణాలు

జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - విజయనగరం : ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద 18 రకాల కుల వృత్తులు, చేతి వృత్తులు, సాంప్రదాయ వృత్తులు చేసేవారికీ 2 లక్షల వరకు రుణాలు అందజే యనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన విశ్వకర్మ ఐ.డి.కార్డు కలిగిన వారికి 5 రోజులు ప్రాథమిక శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం 15 వేలు టూల్ కిట్ ఇన్సెంటివ్ గా మంజూరు చేయడం జరుగుతుందని, వీరికి వ్యాపారం చేసుకొనుటకు లక్ష రూపాయల ఋణం 5 శాతం వడ్డీతో మొదటి విడతగా బ్యాంకు నుండి ఋణం ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. ఈ ఋణం 18 నెలల్లో తీర్చవలసి ఉంటుందని, ఈ ఋణం తీర్చిన మీదట మరో 15 రోజులు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జర్తుగుతుందని, వారికి 2 లక్షల వరకు 5 శాతం వడ్డీ తో బ్యాంకు ఋణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా లో విశ్వకర్మ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకున్న వాటిని సచివాలయం లో పరిశీలన చేసిన జాబితాలో అర్హత కలిగిన దరఖాస్తులను పరిశీలించారు. జిల్లాలో ఈ పథకం క్రింద 5584 పలు ఆర్టిజన్ల నుండి దరఖాస్తులు అందాయని ఈ దరఖాస్తులను డి.పి.ఓ, డి.ఆర్.డి.ఎ ల ద్వారా గ్రామస్థాయిలో, అర్బన్‌లో మెప్మా పి.డి. ద్వారా రెండు రోజుల్లో రీ వెరిఫికేషన్ చేసి సమర్పించాలని తెలిపారు. రీ వెరిఫికేషన్ లో దరఖాస్తుదారు వాస్తవంగా అదే వృత్తి లో కొనసాగుతున్నారా లేదా, రుణానికి అర్హుడా లేదా అనే విషయాలను తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశం లో పరిశ్రమల శాఖ డిడి నాగేశ్వరరావు, డి.పి.ఓ శ్రీధర్ రాజా, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గోవిందరావు, మెప్మా పి.డి. సుధాకర్ రావు, బి.సి.కార్పొరేషన్ ఈ.డి. పెంటోజీ రావు తదితరులు పాల్గొన్నారు.

నెట్వర్క్ సామర్థ్యం పెంచేలా వీఐ ప్రణాళికలు

విశాలాంధ్ర - విజయనగరం : దిగ్గజ టెలికం టెలికాంకంపెనీ అయిన వి (వీఐ)ఆంధ్రప్రదేశ్‌లోని తమ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని 1,000 పైచిలుకు సైట్లలో ఎల్టిఈ 2500 ఎంహెచ్ జెడ్ బ్యాండ్‌లో స్పెక్ట్రంను 10 ఎంహెచ్ జెడ్ నుంచి 20 ఎంహెచ్ జెడ్ కివి (వీఐ) అప్‌గ్రేడ్ చేసింది. తద్వారా ఈ లేయర్‌లో నెట్‌వర్క్ సామ ర్థ్యాన్ని రెట్టింపునకు పెంచుకుంది.తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, చిలకలూరిపేట, విజయనగరం, మదనపల్లె, మంగళగిరి, నంద్యాల, శ్రీకాకుళం, గుంటూరు, హిందూపూర్, కడప, విశాఖపట్నం, విజయవాడ, నరసరావుపేట, ప్రొద్దుటూరు, తాడిపత్రి తదితర నగరాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ అప్‌గ్రేడ్‌తో వీ గిగానెట్ నెట్‌వర్క్‌పై కస్టమర్లు మరింత వేగవంతమైన డేటా స్పీడ్‌ను అనుభూతి చెందగలరు. నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అప్‌గ్రేడ్ చేయడంద్వారా, తమ వినియోగదారులకు మెరుగైన మెరుగైన వేగాన్నిఅందించివారివిశ్వసనీయతనుపెంపొందించాలన్నవి (వీఐ) విస్తృత వ్యూహానికి అనుగుణంగా ఈ స్పెక్ట్రం అప్‌గ్రేడ్ చేపట్టబడింది.

కళింగాంధ్ర చరిత్రకు ఎనలేని సేవలు..డా. కె.ముత్యం సంస్మరణ సభలో వక్తలు

విశాలాంధ్ర - విజయనగరం : ప్రముఖ రచయిత, కళింగాంధ్ర సాహిత్య పరిశోధకులు కె. ముత్యం సంస్మరణ సభ అభ్యుదయ రచయితల సంఘం విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక గురజాడ స్వగృహంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా విజయనగరం అరసం అధ్యక్షులు జిఎస్ చలం మాట్లాడుతూ ముత్యం కళింగాంధ్ర సాహిత్య పరిశోధనకు, శ్రీకాకుళం సాయుధ పోరాటాన్ని, ఆ పోరాటంలో పాల్గొన్న యోధుల చరిత్రను ఎన్నో వ్యయప్రయాసులకు ఓర్చి సేకరించి పుస్తక రూపంలో తీసుకువచ్చి కళింగాంధ్రకు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసారని శ్లాఘించారు. ప్రముఖ జానపద పరిశోధకులు బద్రి కూర్మారావు మాట్లాడుతూ ముత్యం శ్రీకాకుళం జిల్లాలో గ్రామ గ్రామాన తిరిగి సుబ్బారావు పాణిగ్రాహి, గుండమ్మ వీర గుండమ్మ, బంకుపల్లి మల్లయ్య శాస్త్రి గంటి రాజేశ్వరరావు, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు పుల్లెల శ్యామసుందర రావు, మార్పు పద్మనాభం, బెందాళం గవరయ్య గానుగుల తరుణాచారి వంటి ప్రముఖ యోధుల జీవిత చరిత్ర సేకరించి పుస్తక రూపంలో తీసుకువచ్చి కళింగాంధ్ర చరిత్రకు వెలలేని సేవలను చేసారని తెలిపారు.తన జీవితాన్ని కళింగాంధ్రకు అంకితం చేసిన మహానుభావుడని కీర్తించారు. తెలంగాణ బిడ్డగా జన్మించిన తన జీవితము చివరి బొట్టు వరకు కళింగాంధ్ర చరిత్రను, ఆనాడు బ్రిటిష్ వారు సేకరించిన గ్రామాల చరిత్ర కైఫీయతులను సేకరించి ఉత్తరాంధ్ర ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచారని అరసం ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సభలో రెడ్డి శంకర్రావు, చీకటి దివాకర్, గురజాడ ఇందిర, దప్పు శ్రీను, స్వామి, పి వి బి శ్రీనివాస్, జీవి శ్రీనివాస్, జి.జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆస్తమా, ఊపిరితిత్తుల సమస్యలపై ప్రజలు అప్రమాతులుగా వ్యవహరించాలని పట్టణానికి చెందిన ప్రముఖ ఊపిరితిత్తుల వైద్యనిపుణులు డాక్టర్ అవనాపు భాను ప్రకాష్ సూచించారు. పట్టణంలోని వైయస్సార్ నగర్‌లో యేసు ప్రేమాలయం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఊపిరితిత్తుల వైద్యనిపుణులు డాక్టర్ ఏ భాను ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా పొగ త్రాగే వారిలోను, సిమెంట్ ఫ్యాక్టరీలు వంటి దుమ్ము ధూళి వాతావరణంలో పని చేసే వారిలో ఊపిరితిత్తుల సమస్యలు ఎక్కువగా వస్తాయన్నారు. ఊపిరితిత్తుల సమస్యలు వచ్చినట్లయితే అశ్రద్ధ చేయకుండా అందుబాటులో ఉన్న వైద్యులను సంప్రదించాలని సూచించారు. టీబి వంటి వ్యాధులకు కూడా ఇప్పుడు పూర్తిగా నయం చేసేందుకు చికిత్సలు ఉన్నాయని, ఇటువంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ శిబిరానికి వచ్చిన వందలాదిమందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య సమస్యలకు కూడా పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. బిపి చక్కెర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఏసు ప్రేమాలయం పాస్టర్ అలజంగి రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో బిషప్ వి.జాషువ, సిస్టర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ల రాం ప్రసాద్

విశాలాంధ్ర - ఎస్.కోట : మంగళవారం తిరుమలలో స్వర్గీయ ఎన్టీ రామా రావు ఏర్పాటు చేసిన అన్నధాన భోజన కార్యక్రమంలో భాగంగా భక్తులతో కలిసి సాధారంగా అన్నప్రసాదంని స్వీక రించిన లికీ.శే" మాజీ మంత్రి వర్యులు కోళ్ల అప్పల నాయుడు గారి కుమారుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్‌లి మరియు కుటుంబ స భ్యులు. 1985 వ సంవత్సరంలో పెద్దాయన లిస్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు రోజుకి 2000 మందితో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారని, నేడు ఈ అన్నదాన కార్యక్రమం రోజుకి 1,00,000 మందికి భోజన వసతి కల్పించే కార్యక్రమంగా మారిందని, దీనికి సహకరించిన భక్తు లంద రికీ మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియజేస్తునన్నారు. అంతే కాకుండా ఈ కార్యక్రమాన్ని రోజు పవిత్రమైన మనసుతో అమలు చేస్తున్న అధికారులకు మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఈ రోజు నేను నా కుటుంబంతో సహా అన్న ప్రసాదం స్వీకరించటం జరిగిందని, భోజనం చాలా రుచిగా శుభ్రత కూడా పాటిస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వారందరినీ అభినందిస్తునన్నారు.

ఉత్పాదకతను తెలుసుకోవడానికి పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర - భోగాపురం : ప్రతి సంవత్సరం పంట కోత ప్రయోగం వలన మొత్తం ఉత్పాదికత తెలుసుకోవచ్చు అని తహసిల్దారు సురేష్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ సిబ్బందికి పంట కోత ప్రయోగంపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రయోగం వలన చాలా లాభాలు ఉన్నాయని అన్నారు. మండలంలో సరాసరి దిగుబడి తగ్గి నప్పుడు ఆ క్లస్టర్ లో ఉన్న పంటలకు ప్రభుత్వం ద్వారా బీమా పొందవచ్చు అని అన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు సమయంలో దిగుబడి అంచనా వేయవచ్చని వ్యవసాయ శాఖ అధికారి హరికృష్ణ తెలిపారు. అనంతరం ఏఎస్ఓ చరణ్ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో వరి పంట పంట కోత ప్రయోగం కు ఎంపిక అయిందని అన్నారు. మండలంలో సుమారు 1600 ఎకరాలు వరి పంటను ఖరీఫ్ సీజన్లో పండిస్తున్నారని అన్నారు. 100 హెక్టార్లకు ఒక క్లస్టర్ గా తీసుకొని ఒక్కొక్క క్లస్టర్‌కి నాలుగు పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిని జోత్స్న వీఆర్వో లు, విఏఏలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

దివంగత పోలీసు ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పోలీసు సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన పోలీసు ఉద్యోగులు, దివంగత పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులు మరియు హెూంగార్డు కుటుంబసభ్యులతో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం సమావేశమై, వారి వ్యక్తిగత, ప్రభుత్వం నుండి ఇంకనూ రావల్సిన బకాయిలు, ఇతర రాయితీలు గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఉద్యోగ విరమణ పొందిన పోలీసు ఉద్యోగులు, సర్వీసులో ఉంటూ వివిధ కారణాలతో మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులతోను మరియు హెూంగార్డు కుటుంబ సభ్యులతో మమేకమై, వారి యొక్క యోగ, క్షేమాలు, పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఒకొక్కరితో ప్రత్యేకంగా మాట్లాడి వారికి ప్రభుత్వం నుండి రావలసిని భద్రత, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, చేయూత, విడో పండ్, కార్పస్ ఫండ్, అడిషినల్ కార్పస్ ఫండ్, గ్రూఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ నగదు వంటి ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు సకాలంలో అందినది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఇంక ప్రభుత్వం నుండి బకాయి ఉన్న వాటి ప్రస్తుత స్థితిగతులను గురించి పోలీసు కార్యాలయ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన వారి కుటుంబ సభ్యులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని, కార్యాలయ ఉద్యోగులను ఆదేశించారు. విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు పెండింగులో ఉన్న కారుణ్య నియామకాలు గురించి ఆరా తీసారు. పెండింగులో ఉన్న కారుణ్య నియామాకాలు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నది, ఏ కారణంగా పెండింగులో ఉన్నది కార్యాలయ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. కొంత మంది పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం నుండి పెండింగులో ఉన్న జిపిఎఫ్, గ్రూఫ్ ఇన్సూరెన్స్, ఎన్క్యాష్ మెంట్ లీవ్, ఫించను, కారుణ్య నియామకాలు గురించి రావలసి ఉన్నాయని, వాటిని సకాలంలో పరిష్కరించి, మంజూరయ్యే విధంగా చర్యలు చేపడతామన్న భరోసాను జిల్లా ఎస్పీ కల్పించారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీసు ఉద్యోగులు, మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఏ అవసరమున్నా తమను సంప్రదించ వచ్చునని, ఎల్లవేళలా వారికి అండగా ఉంటామన భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, స్పెషల్ బ్రాంచ్ సిఐ ఎ.వి. లీలారావు, మహిళా పీఎస్ సిఐ ఈ.నర్సింహామూర్తి, ఆర్ఐ ఎస్.గోపాల నాయుడు, ఆఫీసు సూపరింటెండెట్లు ప్రభాకరరావు, వెంకటలక్ష్మి, ఆర్ఎస్ఐలు ప్రసాదరావు, ఆలీ, పోలీసు అసోసియేషను రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, దివంగత పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులు, ఉద్యోగ విరమణ పొందిన పోలీసులు మరియు ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.